ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

శనివారం 7-06-2025 పేజీలు : 7

## డ్రగ్స్ వల్ల ఒక తరాన్ని కోల్పోతున్నాం

### హుస్నాబాద్ నియోజకవర్గం జేపీసీ కోఆర్డినేటర్ డ్యాగాల సారయ్య



ఎల్కతుర్తి జూన్ 6 ( ప్రజాజ్యోతి) ఎల్కతుర్తి మండలం లో డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర శుక్రవారం రెండవ రోజు గోపాల పూర్,జిలుగుల, పెంచికలపేట, జగన్నాధపూర్ గ్రామాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గ జేఏసీ కోఆర్డినేటర్ డ్యాగల సారయ్య మాట్లాడుతూ ఈ డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర హుస్నాబాద్ జేపీసీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది అని అదేవిధంగా గ్రామాలలో నున్న మహిళ తల్లులతో మాట్లాడుతూ నేటి యువత డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలను వినియోగిస్తూ వాటికి బానిసవుతూ వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సాతూరి చంద్రమౌళి ,సీసీ లు అంబాల శ్రీనివాస్, హైమావతి, పెట్టెం కుమార్ స్వామి, తాళ్ల పెల్లి జగన్ ,చుంచు ఐలయ్య, తాళ్లపేల్లి ప్రభాకర్, తాళ్లపేల్లి సాగర్ తాళ్ల పెల్లి కోటి, కర్రె సమ్మయ్య తెలంగాణ సాంస్కృతిక కళాకారుల సారథులు మహిళలు, ప్రజాప్రతినిధులు, సి ఎ లు తదితరులు పాల్గొన్నారు.



# కాసుల వేట ప్రజారోగ్యంతో ఆట

- జిల్లాలో పెట్రేగిపోతున్న 'కల్తీ' మాఫియా - రోజుకు రూ. కోట్లలో అక్రమ వ్యాపారం.... - నామమాత్రంగా ఆహారభద్రతా శాఖ తనిఖీలు

కరీంనగర్ క్రైం, జూన్ 6: కల్తీ.. కల్తీ... ఆహారపదార్థాలు, వస్తువులు, నూనె, ఔషధాలు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, పెట్రోల్, మద్యం వంటి ఇలా ప్రతి ఒక్కటీ కల్తీ అవుతోంది. పట్టణం, గ్రామీణ ప్రాంతమనే తేడా లేకుండా కల్తీ మాఫియా విజృంభించి ప్రజల ప్రాణాలను హరించే విధంగా కాలకుటవిషాన్ని విరజిమ్ముతున్నది. ఆహార పదార్థాలు, వస్తువులు, పప్పు దినుసుల కొనుగోలు సమయంలో అసలైనది ఏదో... నకిలీది ఏదో తెల్చుకోలేని పరిస్థితిలో ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. కల్తీని అరికట్టి ప్రజారోగ్యాన్ని పరిరక్షించాల్సిన ఆహారభద్రత (ఫుడ్‌సేఫ్టీ), విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్, రెవెన్యూ ఇతర విభాగాల అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తుండడంతో జిల్లా వ్యాప్తంగా కల్తీ మాఫియా రెచ్చిపోతున్నదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పట్టణం, గ్రామం అనే తేడాలేకుండా అంతటా కల్తీ మాఫియా విజృంభిస్తున్నది. కొందరు వ్యాపారులు కాసులకు కక్కుర్తిపడి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు.

## పేదవాడి సొంతింటి కలను సాకారం చేసిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

- ఎమ్మెల్సీ కవితపై కాంగ్రెస్ ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ఫైర్..
- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత కార్యక్రమంలో సంచలన వ్యాఖ్యలు....
- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

పర్వతగిరి, జూన్ 06 (ప్రజాజ్యోతి) పర్వతగిరి మండల కేంద్రం లోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో మండల పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు స్థానిక ఎంపీ కడియం కావ్య మరియు జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి ముఖ్య అతిథిగా హాజరై 249 లబ్ధిదారులకు సుమారు 12 కోట్ల 45 లక్షల రూపాయలు విలువ గల మంజూరు పత్రాలను అందజేశారు.



5 లో..



## మెగా ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

- నగర మేయర్ గుండు సుధారాణి

7 లో..

# "తరుణి స్వచ్ఛంద సంస్థ"..ఆధ్వర్యంలో స్టేక్ హెూల్డర్ మీటింగ్..!



**సంగెం,జూన్06(ప్రజాజ్యోతి):**
మండలంలోని తరుణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన స్టేక్ హెూల్డర్ మీటింగ్ కార్యక్రమం ఎంతో ఉత్సాహభరితంగా ప్రయోజనకరంగా సాగింది.ఈ కార్యక్రమంలో గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పలు విభాగాల ప్రతినిధులు,పిల్లల తల్లిదండ్రులు,టీచర్లు,బాలికల కమిటీ సభ్యులు,కార్యక్రమం "చందమామ రావే...జాబిల్లి రావే"..అంటూ ఆహ్లాదకరంగా ప్రారంభమైంది.

ఈ సందర్భంగా సమకాలీన సమాజంలో మొబైల్ వాడకం,సోషల్ మీడియా ప్రభావం వంటి ప్రధాన అంశాలపై చర్చలు జరిగాయి సోషల్ మీడియా వార్నియర్ రాజశేకర్ మాట్లాడుతూ..ఇన్‌స్టాగ్రామ్,యూట్యూబ్ వంటి మొబైల్ ఆప్లికేషన్లు విద్యార్థుల చదువుపై ప్రభావం చూపుతున్నాయి. తల్లిదండ్రులు పిల్లల మొబైల్ వాడకాన్ని గమనించాలి,ఆపదలోకి వెళ్లకూడదు అని హెచ్చరించారు విద్యార్థి తల్లి స్పందిస్తూ తల్లిదండ్రులు తమ పిల్లల విషయంలో బాధ్యత తీసుకోవాలి.స్కూల్,కాలేజ్ వెళ్తున్న సమయంలో ఒక నిఘా తప్పనిసరి అని అన్నారుసిడబ్ల్యూసి చైర్మన్ వసుధ మాట్లాడుతూ టీనేజ్ పిల్లల విషయంలో తల్లిదండ్రులు కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలి.వారి ముందు గొడవలు పడకూడదు.అలా చేస్తే పిల్లలపై నెగటివ్ ప్రభావం పడుతుంది అని సూచించారు సిడబ్ల్యూసి-కోఆర్డినేటర్ మాట్లాడుతూ చైల్డ్ మారేజెస్,పిల్లల రక్షణ అంశాల్లో ఎవరైనా 1098 లేదా 181 నంబర్లకు కాల్ చేసి సమాచారమివ్వాలి.ఈ అంశాల్లో మనం అందరం కలిసికట్టుగా ముందుకు రావాలి" అని తెలిపారు మాజీ ఎంపీపీ కందగట్ల కళావతి మాట్లాడుతూ వేసవి సెలవుల్లో పిల్లలు అపవృథా కాకుండా శిక్షణా కార్యక్రమాలు,క్రీడలు,సృజనాత్మక అంశాల్లో పాల్గొనేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి అని చెప్పారు.ప్రతి ఒక్కరూ తరుణి సెంటర్ ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ సమావేశం ద్వారా పలు సమస్యలపై చర్చ జరగడంతో పాటు,బాలికల భవిష్యత్తుకు దారి చూపే సూచనలు,మార్గదర్శకాలు వెలువడ్డాయి.తరుణి సంస్థ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ప్రశంసించారు.ఈ కార్యక్రమం లో ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ రణధీర్,క్లస్టర్ కో-ఆర్డినేటర్ భవాని, అంజలి,మంజుల,సెంటర్ వాలంటీర్ మౌనిక,కీర్తి, ప్రవళిక, కౌన్సిలర్ చైత్ర,తండా వాలంటీర్,ట్యూటర్ లు రాజేందర్, స్వప్న,వనజ,విద్యార్థులు,అంగన్వాడీ సిబ్బంది, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

**మండల తహశీల్దార్ శ్రీనివాస్**

రాయపర్తి, జూన్ 6 ప్రజా జ్యోతి
ప్రభుత్వ పాఠశాలలతో విద్యా ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్య లభిస్తుందని తల్లిదండ్రులతో పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి అనీ స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు. పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ హైదరాబాద్ వారి ఆదేశాను సారంగా శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి మామిడి జ్ఞానేశ్వర ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల రాయపర్తి నందు బడిబాట కార్యక్రమం ప్రారంభించబడినది . శుక్రవారం తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రజలచే గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగింది.అదేవిధంగా బడిబాట పాంప్లెంట్ మరియు బ్యానర్స్ ఆవిష్కరణ కార్యక్రమం రాయపర్తి కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో రాయపర్తి మండల తహసిల్దార్ శ్రీనివాస్ చే ఆవిష్కరించబడినవి. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన గౌరవ తాసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మంచి విద్యా ప్రమాణాల తో కూడిన విద్యను అందిస్తున్నందున అదే విధంగా ప్రభుత్వము సకల సదుపాయాలు కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం చేసేటువంటి సందర్భంలో అందరూ తల్లిదండ్రులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో గత పదవ తరగతి పబ్లిక్ పరీక్షల యందు500 పైకి మార్కులు సాధించినటువంటి విద్యార్థులను మరియు జిల్లా పరిషత్ పాఠశాలల యాజమాన్యంలో జిల్లాలోని అత్యధిక మార్కులు 562 సాధించి మొదటి స్థానంలో నిలిచిన కుమారి మర్రి రక్షిత ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాయపర్తి గారే కృష్ణమూర్తి మాట్లాడుతూ శుక్రవారం ప్రారంభించబడిన జయశంకర్



బడిబాట ప్రోగ్రాంకు అందరూ ఉపాధ్యాయులు హాజరై ప్రతిరోజు వారికి కేటాయించినటువంటి ఏరియాలకు వెళ్లి తల్లిదండ్రులతో సంప్రదించి ప్రభుత్వ పాఠశాల పథకాల గురించి వివరించి పిల్లల నమోదు శాతాన్ని పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఎంపీపీ ఎస్ రాయపర్తి ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు లక్ష్మి మేడం మరియు ఉపాధ్యాయ మిత్రులు హాజరై ప్రాథమిక స్థాయిలో ఉన్నటువంటి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుమ్మ రమేష్ రెడ్డి వరంగల్ జిల్లా వయోజన విద్య ప్రాజెక్టు అధికారి, సుభాష్ మోబిలైజేషన్ వరంగల్ జిల్లా అధికారి,పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శర్మ , ఉప్పలయ్య, ఎం రోజా రాణి, ప్రవీణ్ రెడ్డి , ఎన్ రాధా కె శ్రీనివాస్, ఆర్ సురేందర్, స్వామి, నరసింహులు సంధ్యారాణి, ప్రభాకర్ , దేవేందర్ ,సిఆర్పి రమేష్, ఉమా బోధ నేతల సిబ్బంది మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో దుక్కిటేద్దు మృతి..!

**-ప్రభుత్వమే ఆదుకోవాలి...రైతు పొన్నర్సు చంద్రశేఖర్**

**సంగెం,జూన్06(ప్రజాజ్యోతి):**
విద్యుత్ షాక్ తో దుక్కుటెద్దు మృతి చెందిన ఘటన మండలంలోని గాంధీనగర్ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది.బాధిత రైతు పొన్నర్స్ చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం..మండల కేంద్రంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన రైతు చంద్రశేఖర్ తన గ్రామంలోని నానువాస లక్ష్మినారాయణ తనకున్న ఎకరంన్నార వ్యవసాయ భూమిలో పత్తి గింజలకు అచ్చు తులుతుండగా కరెంట్ తీగలు కిందికి ఉండడం వల్ల కరెంట్ షాక్ తో ఎద్దు మరణించినట్లు రైతు చంద్రశేఖర్ తెలిపాడు.సుమారు ఎద్దు విలువ రూ.80 వేల వరకు ఉంటుందని,ప్రభుత్వమే తనను ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు



## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



**గూడూరు,జూన్ 06.ప్రజాజ్యోతి**
వచ్చే వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహనా కలిగించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్ (ఎంసీహెచ్)అధికారి డాక్టర్ సారంగం,డాక్టర్ లక్ష్మీనారాయణ,డిస్ట్రిక్ట్ ఇమ్మైజేషన్ ఆఫీసర్(డిఐఓ)అన్నారు. శుక్రవారం గూడూరు మండలం తీగలవేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు పై పీ హెచ్ సీ స్టాఫ్ తో రివ్యూ మీటింగ్ నిర్వహించారు.అలాగే హై రిస్క్ విలేజ్ లో మెడికల్ క్యాంప్ లు నిర్వహించాలని ఆదేశించారు.అనంతరం పీహెచ్సీ పరిసరాలను పరిశీలించారు.అదేవిదంగా జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు అన్నింటిలోనూ,జిల్లాను ముందంజలో ఉంచాలని, వర్షాకాలం దృష్ట్య,అవసరమైన మందులన్నీ నిలువ ఉంచుకోవాలని ఆదేశిస్తూ, ఓపి రిజిస్టర్స్,రికార్డులు అన్నింటిని కూడా తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రాంబాబు, హెచ్ఈఓ లోక్య,హెల్త్ సూపర్వైజర్ రమేష్,,స్టాఫ్ నర్స్,హెల్త్ అసిస్టెంట్ వి.దాసు,వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఉకల్లు గ్రామంలో
## ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్

**భయాందోళనలకు గురి అవుతున్న తండా వాసులు**

**పలుమార్లు చెప్పిన పట్టించుకోని విద్యుత్ అధికారులు**

**చేతికి అందేలా స్తంభం పై ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్**



**రాయపర్తి, జూన్ 6 ,ప్రజా జ్యోతి.**
రాయపర్తి:మండలం ఊకల్లు గ్రామం లోని చెరువు ముందు తండాలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను చేతికి అందెలా స్తంభం పై ఏర్పాటు చేయడం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కళ్ళకు కట్టినట్టు కనిపిస్తుంది.విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రమాదకంగా మారడంతో తండావాసులు భయాందోళన లకు గురవుతున్నారు. ఇట్టి విషయమై విద్యుత్ అధికారులకు పలుమార్లు చెప్పినప్పటికీ ఎవరు పట్టించుకోవడంలేదని వారు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనాప్పటికీ ప్రమాదం జరిగితే తప్ప విద్యుత్ అధికారులు స్పందించడం లేదని పలువురు వాపోతున్నారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఇలా ఉండడంతో తండలో ఉన్న చిన్న పిల్లలను ట్రాన్స్ఫార్మర్ వద్దకు వెళ్లకుండా జాగ్రత్తగా చూసుకుంటూ భయంతో బిక్కుబిక్కుమంటూ బ్రతుకుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## అంగన్వాడి సేవలు సద్వినియోగం చేసుకోండి

**బడిబాట కార్యక్రమంలో సూపర్వైజర్ సరళ**

**జనగామ (కొడకండ్ల) : జూన్ 06 (ప్రజాజ్యోతి) :** అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సరళ అన్నారు. శుక్రవారం మండలంలోని రంగాపురం గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గృహ సందర్శన నిర్వహించి తల్లిదండ్రులకు అంగన్వాడీ పట్ల అవగాహన కల్పించారు. సమావేశం నిర్వహించి అంగన్వాడీలో అందిస్తున్న సేవలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సరళ, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ రమాదేవి, అంగన్వాడి టీచర్లు డి. చంద్రకళ, వి. సుభద్ర, పాల్గొన్నారు.



# లెనిన్ నగర్ లో కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన

### పాల్గొన్న మేయర్ గుండు సుధారాణి, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు



**వరంగల్ సిటీ, జూన్ 6 (ప్రజాజ్యోతి):** గ్రేటర్ వరంగల్ 42వ డివిజన్ లెనిన్ నగర్ లో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 40 లక్షల రూపాయల కార్పొరేషన్ సాధారణ నిధులతో చేపట్టే పనులకు గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 40 లక్షల రూపాయలతో పాటు మొదటి అంతస్తు నిర్మాణానికి అవసరమయ్యే 60 లక్షల రూపాయలు కూడా మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. అంతే కాకుండా లెనిన్ నగర్లో పట్టాలు లేని గుడిసె వాసులకు త్వరలో పట్టాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు లో కూడా 42వ డివిజన్ కు ప్రాధాన్యతనిస్తానని అన్నారు. మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ఈ లెనిన్ నగర్ ప్రాంతంతో పాటు 42 వ డివిజన్ లో మిగిలి ఉన్న అభివృద్ధి పనులకు మంత్రివర్యులు కొండా సురేఖ మురళీధర్ రావు ల సహకారంతో నిధులను మంజూరు చేస్తామని అన్నారు. స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ ఇప్పటికే 42వ డివిజన్లో 80శాతం అభివృద్ధి పనులను పూర్తి చేశామని కార్పొరేటర్ కాల పరిమితి ముగిసేలోపు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి నిధులను మంజూరు చేయాలని కోరగా వెంటనే స్పందించి పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన కొండ మురళీధర్ రావు, గుండు సుధారాణి లకు డివిజన్ ప్రజలందరి పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల నవీన్ రాజ్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్, డివిజన్ అధ్యక్షులు ఏలుగు సాంబేష%శీ%, లెనిన్ నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చింతపట్ల కమలాకర్, గుంటి కుమార్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మజ్జిగ తిరుమల్, మాజీ కార్పొరేటర్లు కత్తెరసాల వేణుగోపాల్, బత్తిని వసుంధర, కాంగ్రెస్ పార్టీ నాయకులు మీసాల ప్రకాష్, సిద్ధం రాము, 42వ డివిజన్ నాయకులు పోశాల మల్లికార్జున్, సుమన్ గౌడ్, అనిల్, అవునూరి కుమార్, విలాసాగరం శ్రీనివాస్, బండ్ల ప్రవీణ్, మునుకుంట్ల చంద్రమౌళి, వేణు, వెంకన్న, లెనిన్ నగర్ అభివృద్ధి సంఘం నాయకులు పూల రాజేందర్, పలకపాటి శ్రీనివాస్, అబ్బోజు రాజు, పలకపాటి సంజీవ్, భీమారం యాదగిరి, గొడుగు సంతోష్, ఎండి రఫీక్, మోర రాకేష్, సిహెచ్ కుమారస్వామి, లక్క రమేష్, రాయబారపు అశోక్, ఇజ్జగిరి రాజయ్య, మిటుకుల శ్రీనివాస్, సంతోష్, కత్తి అశోక్, ఉమ్మడి హైమా, గొడుగు లావణ్య, ఏరనాగుల కవిత లతో పాటు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం అమలుతో ప్రజల భూ సమస్యలు దూరం

### -జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్



**రఘునాథపల్లి, జూన్ 6 (ప్రజాజ్యోతి)** నూతన భూ భారతి చట్టం అమలుతో ప్రజల భూ సమస్యలు దూరమవుతాయని లిజిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ పేర్కొన్నారు. రఘునాథపల్లి మండలంలోని మాదారం గ్రామంలో, అలాగే జనగామ మండలంలోని ఎల్లంల గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన భూ భారతి (ఆర్ఓఆర్ - చట్టం) రెండో దశ గ్రామ రెవెన్యూ సదస్సులో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా చేపట్టిన గ్రామ రెవెన్యూ సదస్సుకు హాజరైన రైతులు, ప్రజల భూ సమస్యల వివరాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రజల భూ సమస్యల దరఖాస్తులను తీసుకొని, వారికి రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. భూ భారతి చట్టాన్ని అనుసరించి ప్రజల భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ప్రజల నుంచి స్వీకరించిన భూ సమస్యలకు సంబంధించిన వివరాలను రిజిస్టర్లలో అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. సహాయ కేంద్రం (హెల్ప్ డెస్క్)ను పర్యవేక్షించి, పలు వివరాలపై ఆరా తీశారు. ఈ రెండో విడత భూ భారతి రెవెన్యూ సదస్సులు జూన్ 20వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ప్రజలందరూ ఈ సదస్సులను సద్వినియోగించుకొని తమ భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సమర్పించవచ్చుని వెల్లడించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ వెంట తహసీల్దార్లు మోసిన్, హుస్సేన్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి యువ మోర్చా మండల అధ్యక్షుడిగా గొల్లపల్లి సంతోష్ కుమార్



**పర్వతగిరి, జూన్ 06 (ప్రజాజ్యోతి)** బిజెపి పర్వతగిరి మండల యువ మోర్చా అధ్యక్షుడిగా అన్నారం గ్రామానికి చెందిన గొల్లపెల్లి సంతోష్ కుమార్ ఎన్నికయ్యారు. వరుసగా మూడవసారి బాధ్యతలు నిర్వర్తించడం పార్టీ పట్ల ఆయన నాయకత్వం, అంకితభావానికి నిదర్శనంగా ఉందని పలువురు బిజెపి నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం నిబద్ధతతో పనిచేస్తానని ఆయన వ్యక్తం చేశారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు గంటా రవి కుమార్, రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్, మండల ఇంచార్జి జలగం రంజిత్, మండల అధ్యక్షుడు చిమల భిక్షపతికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# నకిలీ ఎరువులు విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

### - పర్వతగిరి సిఐ రాజగోపాల్



**పర్వతగిరి, జూన్ 06 (ప్రజాజ్యోతి)** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు ఎ ఓ ప్రశాంత్ కుమార్ అనుమతితో పర్వతగిరి మండలంలోని వివిధ ఫర్టిలైజర్ షాపుల్లో స్థానిక సీఐ రాజగోపాల్, ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో కలిసి తనిఖీలు చేశారు. షాపుల్లో స్టాక్ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, బిల్ బుక్ ఇతర రికార్డులు తనిఖీ చేసి షాప్ లో ఉన్న సీడ్స్, ఫర్టిలైజర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ రాజగోపాల్ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఫర్టిలైజర్ యాజమానులు వ్యాపార డీలర్స్ బాధ్యతగా నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని, రైతులకు, వ్యవసాయానికి నష్టం కలిగేలా నకిలీ విత్తనాలు అమ్మితే వారిపై చట్టపరంగా కేసులు, పీడీ యాక్ట్ నమోదు చేయక తప్పదని పేర్కొన్నారు. ప్రస్తుత పంట కాలం దృష్టిలో ఉంచుకొని నకిలీ విత్తనాలు ఎక్కువగా సరఫరా అయ్యే అవకాశం ఉండడంతో ముందస్తుగా, రైతులకు, డీలర్లకు అవగాహన కల్పించడం జరిగిందని పటిష్టమైన నిఘాతో నకిలీ విత్తనాలు నివారించేలా తనిఖీలు చేస్తున్నామని తెలిపారు. నాణ్యమైన కంపెనీ విత్తనాలు ఎంచుకోవాలని, లేబుళ్లు, ప్యాకింగ్ లేని విత్తనాలు కొనుగోలు చేయవద్దు అని సూచించారు. తక్కువ ధరకు వస్తున్నాయని గ్రామాల్లోకి వచ్చే మధ్యవర్తుల వద్ద విడి విత్తనాలు కొనుగోలు చేయవద్దని, వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు సూచనలు తీసుకోవాలని తెలిపారు. నకిలీ విత్తనాలు, అనుమానిత వ్యక్తులు ఉంటే ( డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్) లేదా వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# నేడు, రేపు శాలివాహన(కుమ్మర) పెళ్లి సంబంధాల కోసం ఉచిత రిజిస్ట్రేషన్స్




**వరంగల్ సిటీ, జూన్6 (ప్రజాజ్యోతి):** నగరంలోని గిర్మాజీపేట వివేకానంద జూనియర్ కాలేజి దగ్గరలో గల సోమనాథ్ శాలివాహన పరస్పర సహాయక సహకార సేవా పరపతి సంఘం కార్యాలయంలో జిల్లా కుమ్మరి (శాలివాహన)కుల సంఘం మరియు ఈనాడు పెళ్లిపందిరి. నెట్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం చేపడుతున్నట్లు నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి.నెట్ మరియు వరంగల్ జిల్లా కుమ్మరి (శాలివాహన) సంఘం సంయుక్త ఆధ్వర్యంలో కుమ్మరి కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న వారు, సంబంధిత కుటుంభీకులు జూన్ 7వ తేదీ శనివారం మరియు జూన్ 8 ఆదివారం రెండు రోజులలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు సోమనాథ్ కుమ్మరి (శాలివాహన) సంఘం కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్ ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాలకు 8374445190 ఫోన్ నెంబర్ లో సంప్రదించవచ్చునని, ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ ద్వారా కూడా చేసుకోవచ్చుని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలియచేసిన నెంబర్ కు వాట్సప్ ద్వారా కూడా పంపవచ్చునని నిర్వాహకులు తెలిపారు.

# పేదవాడి సొంతింటి కలను సాకారం చేసిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

- ఎమ్మెల్సీ కవితపై కాంగ్రెస్ ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ఫైర్..
- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత కార్యక్రమంలో సంచలన వ్యాఖ్యలు....
- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**పర్వతగిరి, జూన్ 06 (ప్రజాజ్యోతి)**
పర్వతగిరి మండల కేంద్రం లోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో మండల పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు స్థానిక ఎంపీ కడియం కావ్య మరియు జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి ముఖ్య అతిథిగా హాజరై 249 లబ్ధిదారులకు సుమారు 12 కోట్ల 45 లక్షల రూపాయలు విలువ గల మంజూరు పత్రాలను అందజేశారు. ముందుగా జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి మాట్లాడుతూ శారదా దేవి మాట్లాడుతూ అవినీతికి తావు లేకుండా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక జరిగిందని దశలవారీగా ఇళ్ల నిర్మాణం జరుగుతూ ఉంటే అమౌంటు లబ్ధిదారుల అకౌంట్లో పడుతుందని అన్నారు. ఏదైనా సమస్య ఉంటే స్థానిక ఎంపీడీవో జిల్లా సంబంధిత అధికారులకు సమస్యను తెలియజేయాలని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు పారదర్శకంగా వస్తుందని అన్నారు. ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ స్వగ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ కార్యక్రమం పాల్గొనడం సంతోషంగా ఉందని లబ్ధిదారులందరూ నీళ్ల తప్పకుండా నిర్మించుకోవాలని సూచించారు. ఎన్నో సంవత్సరాలుగా పేదవారి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించడం సంతోషంగా ఉందని అన్నారు. నా వంతు కృషి సహకారం ఎల్లప్పుడూ పర్వతగిరి మండలానికి ఉంటుందనిగతంలో పదవులు, పథకాలు అమ్ముకున్నారని, కానీ ఇప్పుడు అలా కాదని అన్నారు. ఎదుటి వారు తప్పుచేశారని మనం చేయవద్దని, మనం నిజాయితీగా పని చేద్దామని, పేద ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారికిమనకు తోచిన సహాయం చేద్దామని పిలుపునిచ్చారు. గ్రామాలలో అందరినీ సమన్వయం చేసుకొని ముందుకెళ్లాలని అన్నారు.ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ పేదవారి సొంతింటి కలను సాకారం చేసిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి వల్లే అవుతుందని అందరం కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నామని పాత, కొత్త అనే విషయాన్నీ మర్చిపోయి పార్టీని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరే విధంగా మనందరం సమిష్టిగా కలిసి పని చేద్దామని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ మరియు ఎమ్మెల్సీ కవితపై సంచలన వ్యాఖ్యలు చేశారు. గత 10 బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకున్న సొమ్ము అంతా సోషల్ మీడియాలో పెట్టి కాంగ్రెస్ పార్టీ మీద బుద్ది జల్లే ప్రయత్నం చేస్తూ ప్రజలను మభ్యపెడుతూ నాటకాలు ఆడుతూ ఇప్పుడు కొత్తగా లిక్కర్ రాని మళ్లీ తెలంగాణలో దోచుకునేందుకు ఢిల్లీ లిక్కర్ రాణి కొత్తగా జాగృతి పేరుతో దేగల తెలంగాణ ప్రజానీకం పై పడటానికి వస్తున్నారని జాగృతి పేరు చెప్పి ఊర్లోకి ఎవరైనా వస్తే తన్ని తరమాలని అన్నారు. తెలంగాణ రాకముందు అస్తులు ఎన్ని ఇప్పుడు ఉమ్మడి కుటుంబ ఆస్తులు ఎన్నీ అని ప్రశ్నించారు. జాగృతి పేరుతో మరో కొత్త నాటకం అడిన ఢిల్లీ మందు సీసాలు అమ్మి జైలుకు పోయింది. తెలంగాణ ప్రజానికం మరవకముందే రాబందుల్లా రాభోతున్నాని, తెలంగాణ ప్రజలు మీ మాటలు విని మోసపోవడానికి ఎవరు లేరని మా నాయకుడు రేవంత్ రెడ్డిని విమర్శించే ముందు ఒకసారి నిన్ను నువ్వు ఆలోచించుకో తస్మాత్ జాగ్రత్త అని నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకుంటే తెలంగాణ సమాజం మిమ్మల్ని ఎవరు క్షమించరు అయ్యా బిడ్డ కలిసి ఆడుతున్న నాటకాలన్నీ ప్రజలందరూ గమనిస్తున్నారని మీ పార్టీకి పుట్టగతులు లేకుండా ప్రజలు తగిన బుద్ది చెప్పిన… రావడంలేదన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం డబ్బులు ఇస్తే ఇల్లు రద్దు చేసి డబ్బులు తీసుకున్న వారిని జైలుకు పంపిస్తా అని దళారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శంకర్ నాయక్, హౌసింగ్ పీడీ, ఏఈ ఉదయశ్రీ, డిఈ సంబంధిత వివిధ గ్రామాల కార్యదర్శులు అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్, నాయక్ జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు పిఎసిఎస్ చైర్మన్ మనోజ్ గౌడ్, ప్రజా ప్రతినిధులు వంగాల రవీందర్, రతన్ రావు, భానోత్ భాస్కర్ నాయక్, కనకరాజు, సునీల్ రావు, కుసం రామచంద్రు, మాజీ ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, సువార్త ఇస్లావత్ సావిత్రి, తొర్రి పద్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

**వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గొలనకొండ వేణు పిలుపు**



**నర్సంపేట:ప్రజాజ్యోతి**
జూన్ 24 మంగళవారం రోజున హైదరాబాద్ లో జరుగు ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం 8వ, రాష్ట్ర మహాసభను విజయవంతం చేయవలసిందిగా ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గొలనకొండ వేణు బీసీ ఉద్యోగులకు శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ… తెలంగాణ రాష్ట్రంలోనున్న అధిక సంఖ్యలో ఉన్న ఆర్టీసీ బీసీ ఉద్యోగులు దైనందిక ఉద్యోగ జీవితంలో, విధి నిర్వహణలో నిరంతరం ఎన్నో ఆటు పోట్లను ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. 78 ఏళ్ళ స్వాతంత్ర భారతదేశంలో ఆర్టీసీ బీసీ ఉద్యోగుల స్థానం రోజు రోజుకు బలోపేతం కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమమే ప్రధాన ఎజెండగా ముందుకు సాగాలన్నారు. మహిళా, పురుష ఉద్యోగుల ప్రమోషన్ విషయంలో ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించి దారి చూపాలన్నారు. ప్రతి నెల న్యాయబద్ధంగా ఆర్ఎం స్థాయి అధికారితో జరుగవలసిన జాయింట్ మీటింగ్ లో బీసీ ఉద్యోగుల వ్యక్తిగత, తదితర సమస్యలను పరిష్కరించ వలసిందిగా ఆయన కోరారు. ప్రతి రెండు సంవత్సరాలకొక సారి జరిగే ఈ రాష్ట్ర స్థాయి మహాసభను ఈనెల జూన్ 24న, బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మధ్యాహ్నం 2 గంటలకు రాష్ట్ర అధ్యక్షులు తిరుపతయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిరంజన్ ఆధ్వర్యంలో జరుగుతుందని అన్నారు. ఈ రాష్ట్ర మహాసభకు ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమశాఖ మాత్యులు, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పాల్గొని ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించెదరు. ఆయనతో పాటు ప్రభుత్వ విప్, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఇలాయ్యా, ముషీరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఆర్టీసీ ఉన్నతాధికారులు పాల్గొంటారని ఆయన వివరించారు. ఆర్టీసీ బీసీ ఉద్యోగుల న్యాయమైన హక్కుల సాధన కోసం, భవిష్యత్తు కార్యాచరణ కొరకై వరంగల్ ఉమ్మడి జిల్లాలోని 9 డిపోలు వరంగల్ -1, వరంగల్ -2, హనుమకొండ, జనగాం, పరకాల, భూపాలపల్లి, తొర్రూర్, నర్సంపేట, మహబూబాబాద్ డిపోలకు చెందిన బీసీ ఉద్యోగులు డ్రైవర్లు, కండక్టర్లు, సూపర్వైజర్లు, మెకానిక్ లు, మహిళా ఉద్యోగులు మరియు వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర మహాసభను జయప్రదం చేయవలసిందిగా వేణు పిలుపునిచ్చారు.

## అసలైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరి కాలేదని జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు వినతి

**పర్వతగిరి, జూన్ 06 (ప్రజాజ్యోతి)**



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం తురుకల సోమవారం గ్రామానికి చెందిన నల్లం శివ, కోల రమేష్, బొంతల రజిత,రాపాక అన్వేష్, చల్ల శేఖర్, వంగాల భరత్, ఎస్.కె పాషా తదితరులు గ్రామంలో అసలైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరి కాలేదని, ఇందిరమ్మ కమిటీ లో ఉన్న సభ్యులకు తెలియకుండానే వేరే వాళ్లకు కమిషన్లు తీసుకుని ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేస్తున్నారని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు వినతి పత్రం అందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**రాయపర్తి జూన్ 6 ప్రజా జ్యోతి**



పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యు రాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శు క్రవారము రాయపర్తి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పైయ్యావుల కవిత కుమార్ దంపతుల కుమార్తె రాజేశ్వరి-దేవేందర్ ల వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్ని, నూతన వదువరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలిపిన మాజీ టీ పీ సీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి మండల నాయకులు ఆకుల సురేందర్ రావు,తాజా మాజీ ఉపసర్పంచ్ ఎండీ మహమూద్,ఎండీ నయిమ్,మరియు చిన్నల యాక్కయ్యతదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి..

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్**




**నర్సంపేట, ప్రజాజ్యోతి**
సిపిఎం వరంగల్ జిల్లా స్థాయి శిక్షణ తరగతులు నర్సంపేట పట్టణం లోని గ్రీన్ రిసార్ట్ లో సిపిఎం జిల్లా కార్యదర్శి, రంగయ్య అధ్యక్షతన ఈరోజు ప్రారంభం కావడం జరిగింది. ఈ తరగతులకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ పాలడుగుల భాస్కర్ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడి అధికారం లోకి వచ్చిన తరువాత మతం పేర ప్రజల మధ్య చీలికలు తీసుక వచ్చి, విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతు తన అధికారాన్ని కాపాడుకుంటున్నాడనీ అన్నారు, ఒక వైపు దేశంలో ప్రజలు నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అని,చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారు అని,మోడి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల మోడీ ప్రభుత్వము పై వస్తున్న వ్యతిరేకతను పక్కదారి పట్టించుటకు హిందూ ముస్లిం మతాల మధ్య చిచ్చు పెట్టే విధంగా విద్వేషాలు రెచ్చగొట్టి కేంద్రంలో మోడి తన అధికారాన్ని నిలబెట్టడానికి ప్రయత్నిస్తున్నాడని, కేంద్రం లోని మోడీ ప్రభుత్వము అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను ఐక్యం చేసి పోరాటల్లోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ ఈసంపెల్లి బాబు, నలిగంటి రత్నమాల, భూక్య సమ్మయ్య, కొరబోయిన కుమారస్వామి, నమిండ్ల స్వామి,హన్మకొండ శ్రీధర్, ఆరూరి కుమార్ ముంజాల సాయిలు, బోళ్ల సాంబయ్య ఎండీ బషీర్ .దుర్గన్న, యారా ప్రశాంత్, మండల, పట్టణ కమిటి, ఏరియా కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం



**నర్సంపేట, ప్రజాజ్యోతి**

బిజెపి నర్సంపేట నియోజకవర్గ కార్యాలయంలో బిజెపి పట్టణ అధ్యక్షులుగూడూరు సందీప్ ఆద్వర్యంలో కార్యక్రమ కో కన్వీనర్ మాల్యాల సాంబమూర్తి అధ్యక్షతన పట్టణ స్థాయి పదాధికారులతో 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం - సంకల్పంతో సాకారం నర్సంపేట పట్టణ కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్, నర్సంపేట పట్టణ ప్రోగ్రాం ఇంచార్జ్ బోద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డిహాజరైనారు. అనంతరం నియోజకవర్గ కార్యాలయ ఆవరణలో మొక్కను నాటి పర్యావరణాన్ని పరిరక్షించేలా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని అన్నారు. 11 ఏళ్ల మోదీ పాలనతో సాధించిన విజయాలు, ఘనతలపై ఈ నెల 4 నుంచి 25 వరకు చేపట్టబోయే కార్యక్రమాలు, కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11 ఏళ్ల మోదీ పాలనలో సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలదే అన్నారు. దేశంలో గత 60 ఏళ్లుగా జరగని ఎన్నో అభివృద్ధి పనులు ఈ 11 ఏళ్లలో చేసి చూపిన ఘన ప్రధాని మోదీదే అని అన్నారు. సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారని ఒక 370 ఆర్టికల్ రద్దు, త్రిబుల్ తలాఖ్ రద్దు, వక్ఫ్సవరణ చట్టం, అయోధ్య రామ మందిర నిర్మాణం, ఇలా చెప్పుకుంటూ పోతే లెక్కలేనన్ని సాహొసపేత నిర్ణయాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఈ 11 ఏళ్ల మోదీ పాలనలో భారత్ ప్రపంచదేశాలలో అగ్రగామిగా పురోభివృద్ధి సాధిస్తోంది అని అది చూసి ఓర్వలేక కాంగ్రెస్ నేతలు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. ఈ దేశంలో ప్రధాని మోదీని మించిన బలమైన నాయకత్వం లేనే లేదన్నారు. కులగనన విషయంలో కాంగ్రెస్ మా క్రెడిట్అని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఈ దేశానికి బలమైన నాయకుడు మోదీ తప్ప మరెవ్వరు లేరన్నారు పెహల్గం దాడిని ప్రపంచమే మెచ్చుకుంటుంటే.. కాంగ్రెస్ విమర్శించడం సిగ్గుచేటన్నారు. ట్రంప్ చెప్తే యుద్ధం ఆపేసారంట అనడం సరికాదు అని పాకిస్తాన్ పై మన యుద్ధం చేయనేలేదు, కేవలం ఉగ్రవాద స్థావారాలపై దాడి చేసామంతే, 370 ఆర్టికల్ రద్దు తర్వాత కాశ్మీర్లో అలాంటి పరిస్థితులు లేవు, కాశ్మీర్లో పర్యాటక అభివృద్ధి రెట్టింపు అయ్యింది, భారత్ దేశ అభివృద్ధిని చూసి ఓర్వలేక కొన్ని దేశాలు కుట్రలు పన్నుతున్నాయన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని అవుతాడని ఖర్గే భయంకరమైన కలలు కంటున్నాడు అని ఎద్దేవా చేశారు. దేశంలో యువత ఉద్యోగాలు చేసే వారుగా కాకుండా.. ఉద్యోగాలు ఇచ్చే వారీగా తయారు చేస్తున్నారు మోడీ అని పేర్కొన్నారు. ఓబీసీ రిజర్వేషన్లను అడ్డుకుంది రాహుల్ గాంధీ కుటుంబం.. ప్రపంచ వ్యాప్తంగా దేశ ప్రతిష్ట పెరుగుతుంటే.. మోడీనీ నాయకునిగా కీర్తిస్తుంటే గర్వకారణం కాదా అనేది ఖర్గే చెప్పాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ సింధూర్ లాంటి దాడులతో పాకిస్తాన్ కు కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడైనా చెశారా అని ప్రతాప్ రెడ్డి గారు ప్రశ్నించారు. ఇక కాంగ్రెస్ని నమ్మే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్లా రామచందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి సూత్రపు సరిత, కందికొండ శ్రీనివాస్, మహిళా మోర్చా అధ్యక్షురాలు మార్త సంధ్యారాణి, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు, ఠాకూర్ విజయ్ సింగ్, వరంగటీ రాజకుమార్, కార్యదర్శులు చేను నరేష్, మాసు శివ, కందికొండ ప్రభాకర్, తప్పెట్ల సతీష్ పోనుగోటి రవీంద్ర చారి, ముత్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లాల నీళ్లు లేక రవినగర్ గ్రామస్తుల నిరసన

**గణపురం ప్రజాజ్యోతి జూన్ 6**



గణపురం మండలంలోని పరశురాంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రవి నగర్ లో నల్లాలు రాకపోతుండడంతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానికంగా గ్రామస్తులు గ్రామంలో నీటి వసతి కొరకు ఏర్పాటుచేసిన బోర్లు పనిచేయకపోతుండటంతో పాటు ఓహెచ్ ద్వారా అందించాల్సిన తాగు నీరు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అధికారులు స్పందించి తమకు నీటి వసతి ఏర్పాటు చేయాలని శుక్రవారం ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు.

## బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలి

**జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్**

**గణపురం ప్రజాజ్యోతి జూన్ 06**



గణపురం మండల కేంద్రంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలం లోని చెంచుకాలని ప్రాంతంలో ఏర్పాటు చేసిన గ్రామసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లావిద్యాశాఖ అధికారి రాజేందర్ మాట్లాడుతూ "బడి ఈడు పిల్లలు బడిలో తప్పక ఉండాలని, నిజజీవితములో విద్యకు ఉన్న ప్రాముఖ్యం దృష్ట్యా పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత దుస్తులు, రుచికరమైన మధ్యాహ్న భోజనం అందజేస్తూ ఆహ్లాదకర వాతావరణంలో విద్యాభోదనను ఉచితంగా అందిచబడుతున్నందున తప్పకుండా ప్రభుత్వ బడిలో చేర్పించేట్టు ఉపాధ్యాయులు తల్లిదండ్రులను, విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీఎంఓ రమేష్ సెక్టోరియల్ అధికారి రాజగోపాల్, మండల విద్యాశాఖ అధికారి శ్రీ ఉప్పలయ్య, జిల్లాపరిషత్తు ప్రధానోపాధ్యాయులు సతీష్ , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి డిసి ఇ బి కిషన్ రెడ్డి , ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యా యిని ఉపాధ్యాయులు, టీజీఎంఎస్ ఉపాధ్యాయిని ఉపాధ్యా యులు, మండల ప్రజాప్రతినిధులు, అధికారులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చిన్నారినిఆశీర్వదించిన సిరికొండ రాష్ట్ర యువజన నాయకులు సిరికొండ ప్రశాంత్

**టేకుమట్ల జూన్ 06 ప్రజాజ్యోతి న్యూస్**



టేకుమట్ల మండలంలోని గర్మిళ్లపెల్లి వ్యాస్తవ్యులు తెలంగాణఉద్యమకారుడు దసారపు రవి కుమార్తె నూతన పల పుష్ప అలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన రాష్ట్ర యువజన నాయకులు సిరికొండ ప్రశాంత్, అలాగే వెంకట్రావుపల్లి(బి), కుమ్మరిపల్లి, జోడిపల్లిగ్రామంలో పోచమ్మ విగ్రహప్రతిష్ట కార్యక్రమానికి హాజరై అమ్మవారి ఆశీస్సులు, బ్రాహ్మణులచే ఆశీర్వాదం పొందారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ప్రశాంత్ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్మికశాఖ మండల అధ్యక్షులు నేరెళ్ల రామకృష్ణగౌడ్, డిసిసి డైరెక్టర్ దొడ్ల కోటి, మాజీ సర్పంచ్ నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, శంకర్, సముద్రాల మొండి, నేరెళ్ల సునీల్, ముజరాజ్ మండల యూత్ నాయకుడు అన్నవేణి రమేష్, యువజన నాయకుడు రుద్రవీణ్ కుమార్, చరణ్, జక్కుల కిరణ్, బోయిన్ రజినికుమార్, సంఘ రాజేందర్, కిరణ్, వెంకన్న, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**మండల ప్రత్యేక అధికారి బి. రవీందర్**



**జనగామ (కొడకండ్ల) జూన్ 06 ప్రజాజ్యోతి :**

ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నత ప్రమాణాలతో నాణ్యమైన విద్య అందుతుందని మండల ప్రత్యేక అధికారి బి. రవీందర్ అన్నారు. శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా కొడకండ్ల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల కొడకండ్ల బడిబాట కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కోలా చంద్రమోహన్, ఎంపీఓ ఇందిర, గ్రామ కార్యదర్శి మహేష్ చౌహన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, గ్రామస్థులు, పాల్గొన్నారు.

## భూ భారతితో రైతుల సమస్యలు శాశ్వతంగా పరిష్కారం : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, జూన్ 06 (ప్రజాజ్యోతి) :**

భూభారతి (ఆర్.వో.ఆర్) చట్టంతో రైతుల సమస్యలకు శాశ్వతంగా పరిష్కార మార్గాలు చూపుతాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. శుక్రవారం భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ తీరును పరిశీలించేందుకు కలెక్టర్ నర్మెట్ట మండలం వెల్దండ గ్రామపంచాయతీ, బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామంలోని హై స్కూల్ ను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడారు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులు పూర్తి చేసేటప్పుడు తమ సమస్యలను వివరించి చెప్పినప్పుడే పరిష్కారం లభిస్తుంది అన్నారు. దరఖాస్తు వ్రాసేటప్పుడు తగిన ఆధార పత్రాలను అధికారులకు చూపించాలని రైతులకు తెలియజేశారు. రెవెన్యూ అధికారులు కూడా రెవెన్యూ సదస్సులను సమర్థవంతంగా నిర్వహించాలని, రైతుల సమస్యలను పూర్తి వివరాలతో రికార్డులలో నమోదు చేయాలని తెలిపారు. సదస్సుకు వచ్చే ప్రతి ఒక్కరి వద్ద దరఖాస్తు స్వీకరించాలన్నారు. ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు అధికారులు తప్పనిసరిగా విధులలో ఉండాలని అవసరమైతే సాయంత్రం 6 గంటల వరకు ఉండి రైతు సమస్యలను పరిష్కరించాలన్నారు. దరఖాస్తు చేయడం కోసం వచ్చే వారికి హెల్ప్ డెస్క్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని రైతులకు తెలియజేశారు. రైతుల సమస్యలను పరిష్కరించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ సదస్సులో ఆర్డిఓ గోపి రామ్, నర్మెట, బచ్చన్నపేట తాసిల్దార్లు రామానుజాచారి, ఫణి కిషోర్ రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మెగా ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**- నగర మేయర్ గుండు సుధారాణి**

**- కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే కలసి ప్రారభించిన మేయర్**

**వరంగల్ సిటీ, జూన్ 6 (ప్రజాజ్యోతి):** మెగా ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు. శుక్రవారం బల్దియాలోని ఇండోర్ స్టేడియంలో 100 రోజుల కార్యక్రమాల్లో భాగంగా జిడబ్ల్యుఎంసి, మెడి కవర్ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో పారిశుద్ధ్య, మెప్మా సిబ్బందికి ఏర్పాటుచేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే తో కలసి మేయర్ గుండు సుధారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు కార్యక్రమాల అమలు చేయాలని ఉద్దేశంతో తెలంగాణ రైజింగ్ 2047 పేరుతో పట్టణ స్థానిక సంస్థల్లో జూన్ 2వ తేదీ నుండి సెప్టెంబర్ 10వ తేదీ వరకు 100 రోజుల ప్రణాళిక అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన ఎలాంటి విపత్తులను ఎదుర్కొనే విధంగా వరంగల్ మహా నగర పాలక సంస్థను నిర్మించే దిశగా చేస్తున్న కృషి లో ప్రతిరోజు 'ఒక చర్చ ఒక మార్పు' అనే నినాదంతో ముందుకెళుతున్నామన్నారు. బల్దియాలో మౌలిక సదుపాయాలు ప్రజల భాగస్వామ్యాన్ని పెంచి ప్రజలే ముందు అనే నినాదంతో స్థిరమైన పట్టణాభివృద్ధి సాధించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మేయర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం తద్వారా సమాజం ఆరోగ్యంగా ఉంటుందనే ఉద్దేశంతో ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఈ వంద రోజుల కార్యక్రమాల భాగంగా ఈరోజు పారిశుధ్య, మెప్మా సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా



మెడికవర్ ఆసుపత్రి సహకారంతో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మెగా హెల్త్ క్యాంప్ లో డయాబెటిక్ ఆర్తో కార్డియో జనరల్ ఆరోగ్య చెకప్ లతోపాటు దానికి సంబంధించిన పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా స్వయంగా డాక్టర్ ఆయిన కమిషనర్ మేయర్ కు ఆరోగ్య పరీక్షలు చేశారు. కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న మెగా వైద్య శిబిరాన్ని పారిశుద్ధ్య కార్మికులు మెప్మా సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రేటర్ వరంగల్ నగరాభివృద్ధిలో నగర ప్రజలు భాగస్వాములై తమ వంతు సహకారం అందించాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్ డైరెక్టర్ వినోద్, స్థానిక కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, కమిషనర్ అదనపు కమిషనర్ జోన, డాక్టర్ రాజిరెడ్డి, ఎం హెచ్ ఓ రాజేష్, ఇంచార్జ్ సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఆర్టికల్చర్ ఆఫీసర్లు రమేష్, లక్ష్మారెడ్డి,బిడాక్టర్లు సూపర్వైజర్లు, బల్దియా సిబ్బంది, మెప్మా సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో హెల్త్ క్యాంప్

**పరకాల. జూన్ 06, ప్రజా జ్యోతి** పురపాలక శాఖ, తెలంగాణ ప్రభుత్వంచే రూపొందించిన 100 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా మున్సిపల్ ప్రాంతాలలో నివాసయోగ్యమైన స్థిర మరియు పర్యావరణ అనుకూల నగరాలుగా తీర్చిదిద్దుట కొరకు రూపొందించిన ప్రతిరోజు ఒక చర్య బిఒక మార్పు నినాదంతో శుక్రవారం పరకాల మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సిహెచ్ వెంకటేష్ ఆధ్వర్యంలో మహిళా పారిశుద్ధ్య కార్మికులు, మహిళ స్వయం సహాయక బృందాలకు హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిత్యం పట్టణాన్ని పరిశుభ్రంగా కాపాడే పారిశుద్ధ కార్మికులకు ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని చేరువచేసే స్వయం సహాయక బృందాలకు వైద్య పరీక్షల నిమిత్తం హెల్త్ కేర్ నిర్వహించడం జరిగిందని క్యాంపు ద్వారా వైద్య పరీక్షలు



నిర్వహించి వైద్యుల సలహాలతో పాటు మందులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివ్య, వైద్య బృందం, మహిళా కార్మికులు, స్వయం సహాయక బృందాలు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ ఉద్యోగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్లాంటేషన్ టార్గెట్ సకాలంలో పూర్తి చెయ్యాలి

**అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస రావు**

**ఆత్మకూరు, జూన్ 06 (ప్రజాజ్యోతి):** ప్లాంటేషన్ టార్గెట్ సకాలంలో పూర్తి చెయ్యాలని హనుమకొండ జిల్లా అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస రావు తెలిపారు. శుక్రవారం ఆత్మకూరు మండల కార్యాలయంలో ఆత్మకూరు మరియు దామెర మండలాలకు సంబంధించిన పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధి హామీలు టెక్నికల్ అసిస్టెంట్లకు



మరియు ఈసీలకు, ఏపీఓలకు హనుమకొండ జిల్లా అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస రావు టెక్నికల్ ట్రైనింగ్ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస రెడ్డి మరియు డిస్టిక్ టెక్నికల్ శ్రీధర్ ఏసి పాల్గొన్నారు. ఈ ప్రోగ్రాం లో నర్సరీ మెలకువలు ప్లాంటేషన్ టార్గెట్స్, స్థలాల గుర్తింపు ఇంకుడు గుంతలు కమ్యూనిటీ సోప్ బిట్లు డ్రైనేజ్ అండ్ పిక్స్ మరియు కూలీలకు వంద రోజులు పని కల్పించడానికి ప్లానింగ్ కూలీ రేటు 307 రూపాయలు వచ్చేలా కొలతల మీద మరియు మాస్టర్ సర్కులర్ 2025 అప్డేట్స్ అలాగే మొక్కల సర్వైవల్ మొదలగు అంశాల పైన రిజిస్టర్లు అప్డేషన్ మరియు జాబ్ కార్డు అప్డేషన్ మస్టర్ మెయింటెనెన్స్ మొదలగు అన్ని అంశాలని డీటెయిల్ గా తెలపడం జరిగింది. ఎంపీడీవో ఆత్మకూరు శ్రీనివాసరెడ్డి మరియు దామెర ఎంపీడీవో కల్పన, ఏపీవోలు రాజిరెడ్డి, శారద, ఇసీలు రాము, రాజేష్ హాజరయ్యారు.

# మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక వైద్య శిబిరం

**జనగామ జిల్లా ప్రతినిధి, జూన్ 06 (ప్రజాజ్యోతి) :**



వైద్య, ఆరోగ్య శాఖ, మున్సిపల్, మెప్మా సంయుక్త ఆధ్వర్యంలో జనగాం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందికి శుక్రవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్. కే.మల్లికార్జున రావు, మున్సిపల్ కమిషనర్ పి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ట్ పారిశుద్ధ కార్మికులకు, స్వయం సహాయక గ్రూపు సభ్యులకు, మున్సిపల్ సిబ్బందికి వైద్య చికిత్సలు నిర్వహించారు. తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ సిబ్బంది ద్వారా రక్త, మలమూత్ర నమూనాలను సేకరించి పరీక్షల అనంతరం వైద్యం అందిస్తామన్నారు. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు సిబ్బంది తరచూ దుమ్ము,దుళీ ఇతర కాలుష్య బారినపడుతుంటారని, వారి ఆరోగ్యం కొరకు ఈ ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందన్నారు. స్పెషలిస్ట్ వైద్యులు గైనకాలజిస్ట్, డెర్మటాలజిస్ట్, పల్మనలజిస్ట్, జనరల్ ఫిజీషియన్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జిల్లాలో ముగిసిన వేసవి ఉచిత క్రీడా శిక్షణ శిబిరాలు

**జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు గౌడ్**

**గణపురం ప్రజాజ్యోతి జూన్ 06**



జిల్లాలో ఉచిత వేసవి శిక్షణ బాల్ బ్యాట్మెంటన్ శిబిరాలు శుక్రవారంతో ముగిసినట్లు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి చిర్ర హెచ్ రఘు గౌడ్ తెలిపారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, హైదరాబాద్ ఆదేశాలతో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గత నెల రోజులుగా ఈ శిక్షణ శిబిరాలను ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఎంతోమంది యువకులకు ఈ శిక్షణ శిబిరాల్లో అవకాశం దక్కిందని ఎంతోమంది క్రీడాకారులు బాల్ బ్యాట్మెంటన్ క్రీడలపై మక్కువ పెంచుకుంటున్నారని రఘు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపురం బాల్ బ్యాడ్మింటన్ క్యాంప్ ఇంచార్జి మామిడి శెట్టి రవీందర్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమం

**ప్రైవేట్ పాఠశాలలు వద్దు.. ప్రభుత్వ పాఠశాలలే ముద్దు**

**మండల విద్యాశాఖ అధికారి చదువుల సత్యనారాయణ**





**ఎల్కతుర్తి జూన్ 6 (ప్రజా జ్యోతి)** ఎల్కతుర్తి మండలం దామెర గ్రామం బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జడ్పిహెచ్ఎస్ తిమ్మాపూర్ ఎంపీపీఎస్ దామెర ఎస్సీ కాలనీ పాఠశాలలో జరిగిన బడిబాట గ్రామ సభకు మండల విద్యాశాఖ అధికారి చదువుల సత్యనారాయణ హాజరయ్యి తల్లిదండ్రులకు గ్రామ పెద్దలకు ఎన్రోల్మెంట్ గురించి ప్రభుత్వ పాఠశాలలో లభిస్తున్న వసతులు సౌకర్యాలు గురించి మార్గదర్శనం చేశారు పాఠశాలల్లో బడిబాట ప్రచారంలో భాగంగా కరపత్రములు తల్లిదండ్రులకు గ్రామస్తులకు పంపిణీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి, తిమ్మాపూర్ ఉన్నత పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పుష్పలీల, దామెర పాఠశాల చైర్మన్ రాజేశ్వరి గ్రామ పెద్దలు మాజీ ఎంపీటీసీ ఆదాం మరియు మాజీ ఎస్ఎంసి చైర్మన్ కుమార్ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు గ్రామ మహిళా సమాఖ్య సభ్యులు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులు గ్రామ యువత మాజీ విద్యార్థులు తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.